RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 53 | శనివారం 20 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## టెలిగ్రామ్‌కు చుక్కెదురు..

### కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు

నీట్ పరీక్ష నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని జస్టిస్ తేజస్ కారియా తేల్చి చెప్పారు.కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

2



## తెలంగాణలో మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది.

వార్త 2లో





### మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా

## తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు.


2



### నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై

## కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన

2



నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ ప్రకటన జారీ చేసింది. దేశ అంతర్గత భద్రతలో భాగంగా హోం శాఖ కీలక మైలురాయిని చేరిందని ప్రకటించింది. ఈ మేరకు నక్సలిజం అణచివేతపై నివేదికను విడుదల చేసింది. నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనలో అత్యంత వ్యూహాత్మక అడుగులు వేసినట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ట్రేస్, టార్గెట్, న్యూట్రలైజ్' సిద్ధాంతంతో మావోయిస్టుల నెట్‌వర్క్‌ను భద్రతా దళాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని పేర్కొంది. ఒకప్పుడు నక్సలైట్లకు కోటలుగా ఉన్న వారి సురక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు హోం శాఖ వెల్లడించింది. నక్సలిజంపై పోరులో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి అధునాతన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లను రంగంలోకి దింపినట్లు తెలిపింది.

### యువతకు ప్రధాని

## మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ

సంగారెడ్డి జిల్లాకు బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జాగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని మండిపడ్డారు.



2



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి..

2

### సింగరేణిపై బీజేపీ చిల్లర

## రాజకీయాలు మానుకోవాలి



2

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు.

### విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు..

## సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్

2



మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు.



2

### వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారం..

## హైకోర్టులో ఈడీ పిటిషన్ డిస్మిస్

# తెలంగాణలో మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు



హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కీలక ముందడుగు పడింది. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ అమలుకు కేంద్రం నుంచి అధికారిక అనుమతి లభించింది. మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బాపూఘాట్‌ను 'గాంధీ సరోవర్'గా అభివృద్ధి చేయడానికి వర్కింగ్ పర్మిషన్‌ను మంజూరు చేసింది. రూ.533.42 కోట్ల విలువైన 83.81 ఎకరాల డిఫెన్స్ భూమి వినియోగానికి అనుమతిచ్చింది. ఆర్టిలరీ సెంటర్ గోల్కొండ పరిధిలోని భూమిలో అభివృద్ధి పనులకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చింది.

## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు కృతజ్ఞతలు: సీఎం రేవంత్

మూసీ రిఫర్‌ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు కేంద్రం అనుమతి ఇవ్వడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌కు సీఎం కృతజ్ఞతలు తెలియజేశారు. మూసీ పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి విజన్‌లో ఇదో మైలురాయన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పర్యావరణ, సాంస్కృతిక, ప్రజా ఆస్తిగా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
టెలిగ్రామ్‌కు చుక్కెదురు..

# కేంద్రం నిర్ణయాన్ని సమర్థించిన ఢిల్లీ హైకోర్టు




న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ పరీక్ష నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్‌పై తాత్కాలిక నిషేధం విధించడాన్ని ఢిల్లీ హైకోర్టు సమర్థించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని జస్టిస్ తేజస్ కారియా తేల్చి చెప్పారు.కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. అక్రమ, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారికి టెలిగ్రామ్ ప్రధాన సాధనంగా మారిందని అన్నారు. అనుమానాస్పద ఛానల్స్‌పై చర్యలు తీసుకోవాలని గతంలో పలుమార్లు టెలిగ్రామ్‌కు సూచించామని అన్నారు. అయినప్పటికీ కంపెనీ తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని చెప్పారు.మరోవైపు, టెలిగ్రామ్ తరపున సీనియర్ న్యాయవాది ధ్రువ్ మెహతా వాదనలు వినిపిస్తూ ఎమర్జెన్సీ అధికారలతో నిషేధం విధించడాన్ని కేంద్రం సమర్థించుకోజాలదని అన్నారు. సంబంధిత కంటెంట్‌ను మాత్రమే బ్లాక్ చేయకుండా మొత్తం యాప్‌పై ఎందుకు నిషేధం విధించాల్సి వచ్చిందో వివరించలేదని పేర్కొన్నారు. కేవలం నీట్ పరీక్షతో దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు ముప్పు ఏర్పడుతుందా? అని ప్రశ్నించారు. అయితే, కోర్టు కేంద్రం వాదనలను సమర్థించింది. సెక్షన్ 69ఏ కింద ఒక డిజిటల్ వేదికను నిషేధించే అధికారం ప్రభుత్వానికి ఉందని జస్టిస్ తేజస్ కారియా స్పష్టం చేశారు. నిషేధం ఎత్తివేత కోరుతూ టెలిగ్రామ్ చేసిన అభ్యర్థనను తిరస్కరించారు. జూన్ 22 వరకూ కేంద్రం టెలిగ్రామ్‌పై నిషేధం విధించిన విషయం తెలిసిందే.

# మేకెదాటు డ్యామ్‌కు వ్యతిరేకంగా తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

చెన్నై, అన్వేషనేత్రం ప్రతినిధి

కర్ణాటక ప్రభుత్వం కావేరీ నదిపై మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. డ్యామ్ నిర్మాణంతో కావేరి డెల్టా రైతులకు తీవ్రనష్టం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత నెలలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. మేకెదాటు వద్ద డ్యామ్ నిర్మాణాన్ని అడ్డుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కావేరి నిర్వాహక మండలిలో సభ్యులుగా ఉన్న రాష్ట్రాల ఆమోదం లేకుండా మేకెదాటు ప్రాజెక్టును చేపట్టడానికి వీలులేదని, ఈ విషయమై కేంద్ర జలశక్తి శాఖకు, కేంద్ర నీటి వనరులకు శాఖకు ఆదేశాలివ్వాలని మోదీని కోరారు.


## అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదానికి దారి తీసిన మేకెదాటు ప్రాజెక్ట్‌పై తమిళనాడు అసెంబ్లీలో కీలక తీర్మానం జరిగింది. మేకెదాటు డ్యామ్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కర్ణాటక ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్ట్ కావేరి నదీ జలాల వివాదాల ట్రిబ్యునల్ తుది అవార్డుతో పాటు.. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను పూర్తిగా ఉల్లంఘిస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ, సాంకేతిక అనుమతులు సహా ప్రాజెక్టుకు సంబంధించిన ఎలాంటి అనుమతులూ ఇవ్వొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి కాంగ్రెస్, వీసీకే, ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి.

# నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనపై కేంద్ర హోం శాఖ ప్రకటన జారీ చేసింది. దేశ అంతర్గత భద్రతలో భాగంగా హోం శాఖ కీలక మైలురాయిని చేరిందని ప్రకటించింది. ఈ మేరకు నక్సలిజం అణచివేతపై నివేదికను విడుదల చేసింది. నక్సల్ రహిత భారత్ లక్ష్య సాధనలో అత్యంత వ్యూహాత్మక అడుగులు వేసినట్లు హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. 'ట్రేస్, టార్గెట్, న్యూట్రలైజ్' సిద్ధాంతంతో మావోయిస్టుల నెట్‌వర్క్‌ను భద్రతా దళాలు పూర్తిగా నిర్వీర్యం చేశాయని పేర్కొంది.ఒకప్పుడు నక్సలైట్లకు కోటలుగా ఉన్న వారి సురక్షిత ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నట్లు హోం శాఖ వెల్లడించింది. నక్సలిజంపై పోరులో సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చి అధునాతన లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌లను రంగంలోకి దింపినట్లు తెలిపింది. కాల్ లాగ్ విశ్లేషణ, మొబైల్ డేటా అనలిటిక్స్ ద్వారా మావోల కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. సోషల్



మీడియాలో నిరంతర నిఘా ద్వారా వారి డిజిటల్ ప్రచారం, నిధుల సమీకరణ, నియామకాలకు గట్టి బ్రేక్ వేసినట్లు వెల్లడించింది. సాంకేతిక ఇన్‌పుట్‌ల ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భద్రతా దళాల కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచినట్లు వివరించింది.కాగా, 'ఆపరేషన్ కగార్' పేరుతో 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు దేశవ్యాప్తంగా వారి కదలికలపై నిఘా పెట్టింది. ఎన్‌కౌంటర్లలో కొంతమంది అగ్రనేతలను భద్రతా దళాలు మట్టుబెట్టగా.. మరికొంతమంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. మరోవైపు మావోయిస్టు కార్యకర్తలు, సానుభూతిపరులు కూడా భారీ సంఖ్యలో వివిధ రాష్ట్రాల పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# యువతకు ప్రధాని మోదీ 24 కోట్ల ఉద్యోగాలు బాకీ: జగ్గారెడ్డి

సంగారెడ్డి, అన్వేషనేత్రం ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాకు బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్, ఇక్రిశాట్, ఐఐటీ హైదరాబాద్ తదితర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన మండిపడ్డారు. శుక్రవారం సంగారెడ్డిలోని ఐబీ గెస్ట్ హౌస్‌లో జగ్గారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నెహ్రూ పాలనని బ్రేక్ చేశామని బీజేపీ నేతలు సంబరాలు చేస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు.రాహుల్ గాంధీ తల్లి, తండ్రి, తాత, నానమ్మ, ముత్తాత దేశం కోసం ఏం చేశారో తాను వివరిస్తానని తెలిపారు. మరి12 ఏళ్ల ప్రధాని మోదీ పాలనలో ఏం చేశారో సమాధానం చెబుతారా? అంటూ బీజేపీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల పేరుతో ప్రధాని మోదీ యువతకి 24 కోట్ల ఉద్యోగాలు బాకీ ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా 350 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేశామని చెప్పారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు, దేశ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. చికోటి ప్రవీణ్ సంచలన విషయాలు వెల్లడి..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ అధికార ప్రతినిధి చికోటి ప్రవీణ్ విచారణ ముగిసింది. దాదాపు గంటన్నరపాటు ప్రవీణ్‌ను సిట్ అధికారులు విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ సిట్ కార్యాలయంలో ఆయనను అధికారులు విచారించారు. విచారణకు ముందు సిట్ కార్యాలయం ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో దర్శనం చేసుకున్నారు చికోటి ప్రవీణ్. సిట్ విచారణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. 'ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను. మా ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలను విన్నారు. ఊహించిన దానికన్నా ఘోరంగా ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు విచారణలో నాకు అర్థమైంది. నేను 200మంది ఫోన్లు మాత్రమే ట్యాప్ అయ్యాయని అనుకున్నా. కానీ ఆ జాబితా రెండు వేలకు పైగా ఉంది. నాకు దగ్గరిగా ఉన్న వారి ఫోన్లనూ విన్నారు. విచిత్రం ఏమిటంటే, ఎక్కువగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన ఫోన్లనే ట్యాప్ అయ్యాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భార్యలు, పనిమనుషులకు సంబంధించిన ఫోన్లను ట్యాప్ చేశారు.రాధా కిషన్ రావు ఎవరో తెలియదని కేసీఆర్ అన్నారు. ఆయన నియామకానికి సంబంధించిన జీవో తెచ్చింది కేసీఆర్ కాదా?. ఇలాంటి నీచమైన రాజకీయాలు ప్రపంచంలో బీఆర్ఎస్ తప్ప ఎవరూ చేయరు. ఇది ముమ్మాటికీ కేసీఆర్, కేటీఆర్ చేయించిన ట్యాపింగే. రాధా కిషన్ రావు ఆస్తులపై విచారణ చేయించాలి. లేదంటే కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖలు రాస్తాం. ఫోన్ ట్యాపింగ్ కేసును సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకంగా విచారణ చేయించాలి. నాపై ఈడీ దాడులు జరగడానికి ముందే నా ఫోన్ సంభాషణలు విన్నారు. ఈ కేసు నిందితులకు నార్కో అనాలిసిస్ పరీక్ష నిర్వహిస్తే అసలు నిజాలు బయటకు వస్తాయి' అని తెలిపారు.కాగా, బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు తెలంగాణ డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు చేశారు. టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు ట్యాపింగ్ చేసినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణలో చికోటి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ అధికారులు నేడు విచారణకు పిలిచి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు.

# సింగరేణిపై బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

## ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

హైదరాబాద్,

సింగరేణిపై బీజేపీ ఇకనైనా చిల్లర రాజకీయాలు మానుకోవాలి ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ అన్నారు. సింగరేణి సంస్థపై మాట్లాడే నైతిక అర్హత గానీ, అక్కడ పర్యటించే హక్కు గానీ బీజేపీకి ఎంతమాత్రం లేదని ఆయన స్పష్టం చేశారు. బొగ్గు బ్లాకులను ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ నాయకులు.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని సింగరేణికి వెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ చర్యల ద్వారా బీజేపీ ఎంతటి దౌర్భాగ్య స్థితిలో ఉందో స్పష్టంగా అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.సింగరేణి సంస్థను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు పన్నుతున్నాయని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పైకి మాత్రం వేర్వేరుగా నటిస్తున్నప్పటికీ.. ఈ రెండు పార్టీలు రాజకీయ మిత్రులని విమర్శించారు. సింగరేణిని చుట్టుముట్టి ఇరు పార్టీలు చేస్తున్నవి కేవలం రాజకీయాలేనని మండిపడ్డారు. దేశంలో బొగ్గు గనులను ప్రైవేటీకరిస్తున్న విధానంపై, సింగరేణిని ప్రైవేటుపరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై కిషన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనులను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బీజేపీకి, బొగ్గు నిల్వలపై మాట్లాడే అర్హత ఎక్కడిదని నిలదీశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ ముప్పు నుంచి కాపాడింది, నిరంతరం ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

# విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదు.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమించమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈరోజు(శుక్రవారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు.విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్‌కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్‌మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు.స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్స్‌పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ వాలంటీర్లు, మార్షల్స్‌ను విద్యాసంస్థలు నియమించుకోవాలని అన్నారు. పిల్లలు తెలిసీ తెలియక నేరాల్లో ఇన్వాల్వ్ అవుతున్నారని.. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... అలాంటి వాటిపై పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

# వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారం.. హైకోర్టులో ఈడీ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

వాన్‌పిక్ ఆస్తుల వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కి(ఈడీ) తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాన్‌పిక్ ఆస్తుల విడుదలకు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసిన వాన్‌పిక్ ఆస్తులను విడుదల చేయాలని గతంలో అప్పిలేట్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ ఆదేశాలను హైకోర్టులో ఈడీ సవాల్ చేసింది. ఈ వ్యవహారంలో క్విడ్-ప్రోకో జరిగిందని ఈడీ వాదనలు వినిపించింది. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై స్టే విధించాలని హైకోర్టును కోరింది.ఈ ఆస్తులు.. ఎలాంటి ముడుపులు, నేరపూరిత రాబడుల ద్వారా సంపాదించినవి కావని వాన్‌పిక్ తరఫున న్యాయవాదులు హైకోర్టులో వాదనలు వినిపించారు. ప్రారంభంలో ఈడీ జారీ చేసిన తాత్కాలిక అటాచ్‌మెంట్ ఉత్తర్వులు సరైనవి కావని పేర్కొన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు.. అప్పిలేట్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను సమర్థించింది. ఈడీ వేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన.. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు..

హైదరాబాద్,

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. సోమవారం వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని అల్లు అర్జున్‌ను ఆదేశించింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఏ11 నిందితుడిగా చేర్చారు. థియేటర్ యజమాన్యాన్ని ఏ1 నుంచి ఏ10 వరకు నిందితులుగా చేర్చారు. 23 మందిని నిందితులుగా చేర్చి పోలీసులు చార్జ్‌షీట్ వేశారు. అల్లు అర్జున్‌తో పాటు మిగిలిన వారికి కూడా నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది.
కేసు వివరాలు..
2024 డిసెంబర్ 5వ తేదీన పుష్ప-2 సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. డిసెంబర్ 4వ తేదీన రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు పడ్డాయి. ప్రీమియర్ షో చూడ్డానికి రేవతి అనే మహిళ తన కుమారుడు శ్రీతేజ్‌తో కలిసి సంధ్య థియేటర్‌కు వచ్చింది. ఈ నేపథ్యంలోనే థియేటర్ దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆమె సంఘటనా స్థలంలోనే మృతి చెందగా.. శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో అతడిని చర్లపల్లికి జైలుకు తరలించారు. ఈ నేపథ్యంలోనే అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు మొదట నాలుగు వారాల మధ్యంతర బెయిల్, ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది.



త్యాగాలకు వారసుడు
ప్రజాస్వామ్య ప్రేమికుడు
జనగణ సేవకుడు
భావి భారత నాయకుడు
శ్రీ రాహుల్ గాంధీ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**డాక్టర్లు నిరంతరం పేషెంట్లకు అందుబాటులో ఉండాలి**

**వేగవంతంగా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**









**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 19 (అన్వేషనేత్రం):**

వైద్య సేవలు, అభివృద్ధి పనులపై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్ వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి హాస్పిటల్ కు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సూర్యాపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డులు, ఇన్-పేషెంట్ మరియు అవుట్-పేషెంట్ విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వార్డులలోని రోగులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రావణ్, ఆర్ఎమ్ఓ, వివిధ విభాగాల హెచ్.ఓ.డిలతో సమావేశమై, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా చర్చించారు. జనవరి నెల నుండి మే నెల వరకు ఆసుపత్రికి దాదాపు 1,12,000 కంటే ఎక్కువ మంది అవుట్-పేషెంట్లకు, అలాగే 25,000 పైగా ఇన్-పేషెంట్లకు వైద్య సేవలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం కింద ఆసుపత్రిలో మోకాలి మార్పిడి, ఇతర ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రేడియాలజీ, గైనకాలజీ విభాగాల సేవలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ముఖ్యంగా ఇక్కడి మాత శిశు కేంద్రంలో గైనకాలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే రోగులందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యంతో పాటు, మందులను కూడా అందిస్తున్నామని స్పష్టం చేశారు.

క్యాన్సర్ రోగులకు అండగా పేలియేటివ్ కేర్, కీమోథెరపీ

క్యాన్సర్ బాధితుల కోసం ఆసుపత్రిలో ప్రత్యేకంగా యూనిట్‌ను ఏర్పాటు చేసి, వారికి కీమోథెరపీతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 58 మంది క్యాన్సర్ రోగులు ఈ సేవల ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు.

త్వరలోనే నూతన భవనాలు అందుబాటులోకి

ఆసుపత్రి ఆధునీకరణలో భాగంగా నూతనంగా నిర్మించిన మాతా శిశు సంరక్షణ బ్లాక్ భవన నిర్మాణం పూర్తయిందని, దానికి సంబంధించిన మిగిలిన ఎక్విప్‌మెంట్, ఇతర పనులను త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తెస్తామని ప్రకటించారు. అలాగే దీని పక్కనే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నూతన ప్రధాన భవన పనులు కూడా చివరి దశకు చేరుకున్నాయని, వీటిని వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డిపార్ట్‌మెంట్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు.

ఆసుపత్రికి వచ్చే ఇన్-పేషెంట్లకు వైద్యంతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమం లో సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, ఆర్ఎంఓ లు గీతా వాణి, ప్రశాంతి, డాక్టర్స్ మనీషా, సతీష్, ఉపేందర్ సింగ్, మునిసిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2వ విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు పారదర్శకంగా జరగాలి

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా చర్యలు: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**నల్లగొండ,జూన్ 19 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల అమలు, అర్హుల ఎంపిక, ప్రభుత్వ మార్గదర్శకాలపై గృహనిర్మాణ శాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో 226 గుడిసెలను అధికారులు గుర్తించారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఆ కుటుంబాలన్నింటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

స్లాబ్ లేకుండా గోడలతోనే నిలిచిపోయిన అసంపూర్తి ఇళ్లకు పైకప్పు నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనర్హులని ప్రభుత్వం స్పష్టంచేసిన నేపథ్యంలో, లబ్ధిదారుల అర్హతల పరిశీలనను కచ్చితంగా నిర్వహించాలని అన్నారు. తొలి విడతలో ఎక్కడైనా సాంకేతిక లోపాలు లేదా అవకతవకలు చోటుచేసుకుని ఉంటే, రెండో విడతలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందాలి. దేవరకొండ నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని పేద కుటుంబం ఒక్కటీ మిగలకూడదు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎంపికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరగాలి" అని బాలు నాయక్ స్పష్టం చేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ఆయన, అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





భారత్ జోడో యాత్ర ద్వారా వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఏకైక నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు. రైతు, కార్మిక, విద్యార్థి, మహిళా వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడే సాహసికుడు.

మనందరి అభిమాన నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.


## పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలి







వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యం" అని అన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చని వాతావరణం అందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.రాహుల్ గాంధీ గారి జన్మదినం మరియు విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీఅనంతరం కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. యువత సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, సేవా భావంతో ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో రూ.55 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన



**నల్లగొండ, జూన్ 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి . కిషన్ రెడ్డి , రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలిసి రంగారెడ్డి జిల్లాలో రూ.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండు ప్రధాన రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

లేమూర్ గ్రామంలో రూ.38 కోట్లతో నిర్మించనున్న 14 కిలోమీటర్ల ద్విమార్గ రహదారి పనులను ప్రారంభించారు. ఈ రహదారి లేమూరు--శ్రీశైలం హైవే --తిమ్మాపూర్ మార్గాన్ని అగర్మియాగూడ మీదుగా అనుసంధానించనుంది. దీంతో పరిసర గ్రామాల ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి.

అనంతరం బేగంపేట్ గ్రామంలో రూ.17 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 6.2 కిలోమీటర్ల ద్విమార్గ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. బేగంపేట--ఎలిమినేడు మాదాపూర్ మార్గాన్ని ఆధునికీకరించడం ద్వారా రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదం చేయనుంది.

ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రులు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఈ రహదారులు అందుబాటులోకి వస్తే ప్రజల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు.



రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా
గాంధీ భవన్ (ఇందిరా భవన్) లో టీపీసీసీ మెడికల్, డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ గారి అధ్యక్షతన బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి గారు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం జరిగింది మరియు, మేడ్చల్ మల్కాజ్గిరి కంతి రేణుక, రక్తదానం చేయడం జరిగింది
ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాదళ్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, సేవాదళ్ మహిళలు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కేతిరెడ్డి శకుంతలా రెడ్డి
వర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# వర్షాభావమైనా ఆహార భద్రతకు భరోసా



ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం దెబ్బతింటుందన్న భయాందోళనలు నెలకొన్నా మరోవైపు కేంద్రం వద్ద ప్రస్తుతం భారీగా ఆహారధాన్యాల నిల్వలు ఉండడంతో ఆహారభద్రతపై ఎలాంటి ఎల్‌నినో ప్రభావం ఉండబోదని కేంద్ర ప్రభుత్వం భరోసా ఇస్తోంది. అయితే ఈ నిల్వలను వృథా కాకుండా సరిగ్గా పంపిణీ, విక్రయాలు సాగించగలిగితేనే ధరలు అదుపులో ఉంటాయి. దీనికి ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ అనే పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడే వర్షాభావంతో దేశంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 200కు పైగా జిల్లాల్లో వ్యవసాయానికి ముప్పు వచ్చే పరిస్థితులు కమ్ముకొస్తున్నాయి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉన్న 12 రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో వరి వంటి నీటి అవసరాలపై ఎక్కువగా ఆధారపడే పంటల ఉత్పత్తికి ముప్పు ఏర్పడుతుంది. 122 మిలియన్ టన్నుల వరకు ఉండడం విశేషం. ఏడాది పొడుగునా వరి వినియోగానికి ఇవి సరిపోతాయి. మొత్తం నిల్వల్లో 68.43 మిలియన్ టన్నుల వరి, 53.41 మిలియన్ టన్నుల వరకు గోధుమలు ఉన్నాయి. ఈ భారీ నిల్వల్లో సుమారు 80 కోట్ల మందికి పైగా లబ్ధిదారులకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందించాలంటే ఏటా 56 మిలియన్ టన్నులు అవసరం కాగా, ప్రస్తుత నిల్వలు దాదాపు రెండేళ్లపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉచితంగా సరఫరా చేయడానికి సరిపోతాయి. అందువల్ల దేశానికి ఆహార భద్రతపై భరోసా లభిస్తోంది. ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం నమోదు కాకపోయినా ప్రాథమిక ఆహార లభ్యతకు ఎలాంటి ఢోకా లేదు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్ (ఒఎంఎస్ఎస్) ద్వారా గోధుమ, బియ్యం వంటి ఆహార ధాన్యాలను రాష్ట్ర ప్రభుత్వాలతోసహా భారీ సంఖ్యలో వినియోగదారులకు విక్రయించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంక్షేమ పథకాల కోసం ఎఫ్‌సిఐ నుండి నేరుగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేయవచ్చు. ఆహార భద్రతను నిర్వహించడం, నిల్వలు వృథా కాకుండా చూడడం, మార్కెట్లో ధరలను అదుపులో ఉంచడం ఈ ఒఎంఎస్ఎస్ పథకం ఉద్దేశం. 2025 26లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 176.04 మిలియన్ టన్నులు కాగా, అంతకన్నా ఎక్కువగా 176.16 మిలియన్ టన్నుల ఉత్పత్తిని 2026 27లో సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో 123.15 మిలియన్ టన్నుల వరి, 8.4 మిలియన్ టన్నుల కాయధాన్యాలు, 28.92 మిలియన్ టన్నుల చమురు గింజలు, 13.56 మిలియన్ టన్నుల చిరుధాన్యాలు. 31.04 మిలియన్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి చేయాలని చూస్తున్నారు. అయితే ఆహార ధాన్యల సద్వినియోగానికి ఒఎంఎస్ఎస్ పథకానికి భారీ కేటాయింపులు అవసరమని, ఇథనాల్ (ఇంధనం) ఉత్పత్తి కోసం సబ్సిడీ ధరలో బియ్యం కోటా కేటాయింపును తగ్గించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. దాటాలి! ఘాంజవతీఅంవఎవత్ ఇథనాల్ ఉత్పత్తి కోసం భారత ఆహార సంస్థ దగ్గర ఉన్న బియ్యాన్ని క్వింటాలుకు రూ. 2320 వంతున భారీ సబ్సిడీతో గతంలో ప్రభుత్వం కేటాయించింది. అయితే పెరుగుతున్న ఆహార భద్రత ఆందోళనలు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బియ్యం నిల్వలను కాపాడుకోవాలని, ధరల పెరగకుండా అదుపులో ఉంచడానికి ఈ కేటాయింపులు భారీగా తగ్గించాలని మాజీ అగ్రికల్చరల్ సెక్రటరీ సిరాజ్ హుస్సేన్ సూచించారు. అలాగే ప్రస్తుతం ప్రభుత్వం దగ్గర 4.5 మిలియన్ టన్నుల వరకు పప్పుధాన్యాల నిల్వలు ఉన్నాయి. వీటి ధరలను అదుపులో ఉంచడం చాలా అవసరం. ఇదిలా ఉండగా వాతావరణ శాఖ అంచనా ప్రకారం సాధారణ వర్షపాతం 62.1 మిమీ కాగా, జూన్ 15 వరకు 42.4 మిమీ వర్షపాతమే లభించింది. అంటే దేశం మొత్తం మీద 32 శాతం లోటు వర్షపాతం కనిపిస్తోంది. సాధారణంగా దీనిని ఎదుర్కోడానికి కేంద్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పరాకాష్ట ముఖ్యంగా పప్పు ధాన్యాల సాగు చాలా మందకొడిగా ప్రారంభమైంది. గత ఏడాదితో పోలిస్తే ఈ జూన్ 12 నాటికి పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం 43 శాతం తగ్గిపోయింది. కంది, మినుము, పెసర, వంటి పంటల విత్తనాలు విత్తడం భారీగా పడిపోయింది. కర్ణాటక, మహారాష్ట్రలోని పప్పుధాన్యాల ఉత్పత్తి అత్యధికంగా జరిగే కీలక ప్రాంతాల్లో రైతులు వరుణ కటాక్షం కోసం నిరీక్షిస్తున్నారు. జూన్ 12 వరకు కంది విత్తనాలను 0.09 లక్షల ఎకరాల్లో వేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ కంది సాగు విస్తీర్ణం 57 శాతం తక్కువ. మినుములు 0.27 లక్షల ఎకరాల్లో విత్తగా, గత ఏడాది ఇదే సమయానికి 0.35 లక్షల ఎకరాల్లో వేయడమైంది. అంటే 22 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. గత ఏడాది 1.54 లక్షల ఎకరాల్లో పెసర సాగు చేయగా, ఈ ఏడాది ఇప్పటికి 0.69 లక్షల ఎకరాల్లో విత్తారు. అంటే 55 శాతం సాగు విస్తీర్ణం తగ్గింది. కర్ణాటక ఈశాన్య ప్రాంతం, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం నెలకొంది. మహారాష్ట్ర లోని లాతూరు, సోలాపూర్, తెలంగాణ రాష్ట్రంలో బఠానీ పండిస్తారు. లాతూరులో కందిసాగు ఇంకా ప్రారంభం కాలేదు. కర్ణాటకలోని కలబుర్గిలో కొన్ని ప్రాంతాల్లో కొన్ని వారాల క్రితం వర్షాలు పడడంతో పెసర సాగు ప్రారంభించారు. అయితే నాటిన విత్తనాలు నిలదొక్కుకోడానికి వర్షాలు అవసరం.

## ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

### యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ :**

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.



ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

### ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ :**

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

### రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

### నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని ఆన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొర్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

**ముంబయి :**

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



# వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు



ఈసందర్భంగా అయన పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారువనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "హరిత తెలంగాణ" లక్ష్యంగా విస్తృతంగా మొక్కల పెంపకం చేపడుతోందని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు పచ్చదనంతో కళకళలాడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. వనమహోత్సవం,









వంటి కార్యక్రమాల ద్వారా కోట్లాది మొక్కలు నాటి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల తగ్గుదల వంటి సమస్యలను అధిగమించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. మొక్కలు మనిషి మనుగడకు ఆధారం అని, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనం పెంపు అత్యంత అవసరమని అన్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# వాసవి కుటుంబ సురక్ష పథకం కింద రూ.5 లక్షల చెక్కు అందజేత

**నల్లగొండ, జూన్ 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

వాసవి కుటుంబ సురక్ష పథకంలో సభ్యుడైన బూరుగు చంద్రయ్య మరణించడంతో, ఆయన భార్య బూరుగు కస్తూరిబాయికి పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కును గురువారం వాసవి క్లబ్ గవర్నర్ వీరెల్లి సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, వాసవి కుటుంబ సురక్ష పథకంలో చేరిన సభ్యుడు మరణించినప్పుడు వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు నగదు సహాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటికే వేలాది కుటుంబాలు లబ్ధి పొందాయని చెప్పారు. కార్యక్రమంలో పథకానికి సంబంధించిన అధికారులు, కేసీజీఎఫ్ వాసవి గౌరవాధ్యక్షుడు గజవెల్లి సత్తయ్య,




సీనియర్ సిటిజన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగిరికొండ గోవర్ధన్, కార్యదర్శి మురారిశెట్టి కృష్ణయ్య, కోశాధికారి గజవెల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేతపల్లిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతపల్లి మండల కేంద్రంలో భావి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు









మాట్లాడుతూ, "మొక్కలు మన జీవితానికి ఎంతో అవసరం. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సంరక్షించాలి" అని సూచించారు. అలాగే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గారు, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దవూరలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

**నల్లగొండ, జూన్ 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం రామన్నగూడెం స్టేజ్ సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పరిశీలించి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై అధికారులతో ఆరా తీశారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్పీ, దెబ్బతిన్న వాహనాల పరిస్థితి, రహదారి పరిస్థితులు, ప్రమాదానికి కారణమైన అంశాలను పరిశీలించారు. ఘటనకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంలో పల్నాడు జిల్లా ముప్పాల మండలం కాకర్లపాలెం గ్రామానికి చెందిన కాకర్ల థామస్య (51), ప్రకాశ్‌రావు (35), అలాగే వరంగల్‌కు చెందిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ఇంజినీర్ సాయికుమార్ (20) మృతి చెందినట్లు తెలిపారు. గాయపడిన ముగ్గురిని వెంటనే నాగార్జునసాగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతివేగం, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి నిర్లక్ష్యాలే చాలా ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండడంతో పాటు వేగ పరిమితులను పాటించాలని, ఓవర్‌టేకింగ్ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.







# కట్టంగూర్‌లో వనమహోత్సవ కార్యక్రమం మరియు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

వనమహోత్సవ, కార్యక్రమంలో భాగంగా కట్టంగూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం మండలానికి చెందిన 75 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక అండగా నిలిచే కల్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా










మారిందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమం కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి గ్రామంలో నిరంతర ప్రక్రియగా కొనసాగాలని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఈరోజు నార్కట్పల్లి గ్రామదేవతల పూజ కార్యక్రమాలలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య గారు మాజీ ఎంపిటిసి పుల్లెంల పద్మ గారు మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్ గారు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సట్టు సత్తయ్య గారు ఏడవ వార్డు మెంబర్ జిల్లా మహేష్ గారు చెరువు చైర్మన్ మిరియాల రాములు గారు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ గారు వీరన్న యువసేన అధ్యక్షులు మాదాసు నరసింహ గారు తదితరులు పాల్గొన్నారు



# గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.




ఈ సందర్భంగా రాహుల్ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవాదళ్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది

ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, దేశంలో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత ఉపాధి, రైతుల సంక్షేమం, మహిళా సాధికారత మరియు వెనుకబడిన వర్గాల హక్కుల కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుండి ప్రారంభమై 2023 జనవరి 30న శ్రీనగర్‌లో ముగిసిందని, ఈ యాత్రలో సుమారు 4,080 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి కోట్లాది మంది ప్రజలను కలుసుకున్నారని తెలిపారు.

అలాగే భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం గళం విప్పారని, యువత, రైతులు, కార్మికులు, మహిళలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మరియు మైనారిటీల సమస్యలను దేశ దృష్టికి తీసుకువెళ్లారని అన్నారు.

రాహుల్ గాంధీ ముఖ్యంగా:

లి రాజ్యాంగ పరిరక్షణ
లి సామాజిక న్యాయం
లి కుల గణన (ఝుర్వ జవఅంబం)
లి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల హక్కులు
లి యువతకు ఉద్యోగ అవకాశాలు
లి రైతుల సంక్షేమం
లి మహిళా సాధికారత
లి విద్య, వైద్య హక్కులు
లి ప్రజాస్వామ్య సంస్థల స్వతంత్రత
లి దేశ ఐక్యత మరియు సోదరభావం

వంటి అంశాలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు.

రాహుల్ గాంధీ గారి పుట్టినరోజు సందర్భంగా

గాంధీ భవన్ (ఇందిరా భవన్) లో టీపీసీసీ మెడికల్, డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ గారి అధ్యక్షతన బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి గారు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేయడం జరిగింది మరియు, మేడ్చల్ మల్కాజ్గిరి కంతి రేణుక, రక్తదానం చేయడం జరిగిందిఈ సందర్భంగా రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సేవాదళ్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, సేవాదళ్ మహిళలు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మిద్దెల జితేందర్అధ్యక్షులు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్

గాంధీ భవన్, హైదరాబాద్.

# రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్: 19 (అన్వేషనేత్రం):**

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హామీనిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ని కలిసిన నూతనంగా ఎన్నికైన రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు తనకు తెలుసునని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని అన్నారు. ప్రజలకు రేషన్‌ను సక్రమంగా అందజేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ కాజా మహిమద్దీన్, రేషన్ డీలర్లు, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మారుమూల గిరిజన గ్రామాల్లో ఘనంగా శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు శ్రీ విజయ్ నాయుడు గారి ఆధ్వర్యంలో, భద్రాచలం







శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను మారుమూల గిరిజన గ్రామం అయిన కుర్నపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లపు దుర్గాప్రసాద్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ చీమలమర్రి మురళి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గిరిజనుల మధ్య శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభ్యున్నతి, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారి సేవలను కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల ప్రజలతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా ప్రజలతో కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంక రాజు గారు బ్రహ్మానంద రెడ్డి గారు కాపుల నాగరాజు గారు నాని బాబు గారు సీతాపతి రాజుగారు రాంపండు గారు జిల్లా కార్యదర్శి సోడి చలపతి గారు వర్ష సూరిబాబు గారు మేడ బత్తిన వాసు గారు మాజీ ఎంపిటిసి కుంజా చంటి గారు అలాగే కొన్న కుర్నపల్లి ఎర్రబోరు రామచంద్రపురం యువత పాల్గొన్నారు.

# వేములపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్పీ వార్షిక తనిఖీ

**నల్లగొండ, జూన్ 19 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

నల్గొండ జిల్లా వేములపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. తనిఖీలో భాగంగా ఎఫ్ఐఆర్ రిజిస్టర్లు, కేసు డైరీలు, బీట్ రికార్డులు, వారెంట్లు, పెండింగ్ కేసులు, కమ్యూనిటీ పోలీసింగ్ పత్రాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఇటీవల నమోదైన రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఇతర నేరాల వివరాలను సమీక్షించిన ఎస్పీ.. వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల తగ్గింపునకు ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించడం వంటి చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. గ్రామాలు, ప్రధాన కూడళ్లు, వ్యాపార కేంద్రాలు, దేవాలయాలు, ప్రజా రద్దీ అధికంగా ఉండే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత విస్తరించాలని సూచించారు. నేరాల నియంత్రణతో పాటు నిందితులను గుర్తించడంలో అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దొంగతనాల అరికట్టేందుకు రాత్రి పహారా, వాహన తనిఖీలు, అనుమానితులపై నిఘా మరింత పటిష్ఠంగా నిర్వహించాలని ఆదేశించారు. బీట్ అధికారులు గ్రామాల్లో ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ స్థానిక సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ నిల్వలు, తరలింపు, పేకాట, గుట్కా విక్రయాలు తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇలాంటి వ్యవహారాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సమాచార సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, యువతలో అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలన, శాంతిభద్రతల పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు ఫిర్యాదులను బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది హాజరు, ఆయుధాల సంరక్షణ, సమాచార ప్రసార వ్యవస్థలు, అత్యవసర స్పందన ఏర్పాట్లను కూడా పరిశీలించి తగిన సూచనలు చేశారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్న ఎస్పీ.. అనుమానాస్పద వ్యక్తులు, ఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలో ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్, వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.







# భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తున్న పేట ఆలయాలు

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాన్ని అలవర్చుకోవాలి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి








**సూర్యాపేట జిల్లా న్యూస్ జూన్ :19 (అన్వేషనేత్రం):**

సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవ ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది

దాతల సహకారంతో పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయాల్లో భక్తుల్లో భక్తి భావాన్ని పెంపొందించడంలో పేట ఆలయాల కృషి అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శబరి నగర్ లోని శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు శ్రీ సాయి బాబా మందిరం లో శ్రీ షిరిడి సాయినాథ స్వామి 25వ (పంచవిశతి) వార్షిక మహోత్సవాలలో భాగంగా గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న పూజారి కార్యక్రమాల్లో శుక్రవారం చండీ హోమం, రుద్ర హోమం, పంచసూక్త హోమ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సూర్యాపేట పట్టణం ఆధ్యాత్మికతకు పెట్టింది పేరు అన్నారు. దాతల సహకారంతో ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిస్తూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు.

ప్రజలు ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సాయిబాబా ఆలయంలో 25వ వార్షిక ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీనీ ఆయన అభినందించారు.

ఆలయాల్లో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారిని వేద బ్రాహ్మణులు సామూహిక ఆశీర్వాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సాయి బాబా దేవాలయ కమిటీ అధ్యక్షుడు కర్నాటి రవి, మున్సిపల్ కౌన్సిలర్ కొనతం రాజేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, చిలుముల సునీల్ రెడ్డి, నిమ్మల కీర్తి లవన్, మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, శ్రీ లింగమంతుల దేవస్థానం చైర్మన్, మాజీ కౌన్సిలర్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, జిల్లా కాంగ్రెస్ సేవదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడు రావుల రాంబాబు, తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, వెన్న మధుకర్ రెడ్డి, నాగు నాయక్, పడిదల రవి, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, నాగరాజు, రాజబాబు, లేళ్ల సంపత్, మిద్దె జనార్దన్, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



భావి భారత ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన సందర్భంగా నకిరేకల్ పట్టణ మెయిన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు శ్రీ వేముల వీరేశం గారు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం గారు మాట్లాడుతూ, “దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీ గారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయం” అని కొనియాడారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అన్వేషనేత్రం







**హైదరాబాద్,వనస్థలిపురం:-**

ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తండ్రికి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు..రామ్మోహన్ గౌడ్ తండ్రి యాదయ్య గౌడ్ గారి అంతిమ యాత్రలో పాల్గొన్న మంత్రి కోమటి రెడ్డి గారు..ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ తండ్రి యాదయ్య గౌడ్ గారు గురువారం సాయంత్రం మృతి చెందగా శుక్రవారం నాడు దివంగత యాదయ్య గౌడ్ భౌతిక కాయానికి రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారు నివాళులర్పించి,అంతిమ యాత్రలో పాల్గొన్నారు..కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మోహన్ గౌడ్ ను మంత్రి కోమటి రెడ్డి ఓదార్చి,మనోధైర్యం చెప్పారు..యాదయ్య గౌడ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు..వారి కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..





**రంగారెడ్డి జిల్లా:-**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు రూ.30 కోట్ల వ్యయంతో నిర్మించిన 22 కిలోమీటర్ల ఆర్‌సీఐ గేట్--మీర్‌ఖాన్‌పేట్ ప్రధాన రహదారిని ప్రారంభించారు..రావిర్యాల,కొంగరకలాన్,తిమ్మాపూర్,మాదాపూర్,గుమ్మడవల్లి,ఆకుల మైలారం గ్రామాల మీదుగా నిర్మించిన ఈ విశాలమైన ప్రధాన రహదారి ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మెరుగైన,సురక్షితమైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు,ఈ ప్రాంత పారిశ్రామిక,సామాజిక అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది..








ఘా.ఖ ఫౌండేషన్ ఛైర్మన్ మరియు హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ గారులి తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు శ్రీ ూ. సురేందర్ రెడ్డి గారిని, ఉపాధ్యక్షులు ణ.ూ. పాండు గారిని, మరియు జుజ సభ్యులు నా ప్రియమైన మిత్రులు పూల్‌సింగ్ నాయక్ గారిని మరియు తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం యొక్క నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరినీ కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు,.

## కాబోయే ప్రధాని కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ నాయకత్వంలో దేశం ఐక్యంగా, బలంగా ముందుకు వెళ్తుంది.




2. రేవంత్ అన్న కష్టం
రాహుల్ గాంధీ గారి ఆదర్శాలను భుజాన వేసుకుని, 10 ఏళ్ల నిరంకుశ పాలనను ఎదురించి తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరేసిన వీరుడు జవీ రేవంత్ రెడ్డి గారు.
3. ప్రజా పాలన పునాది
రేవంత్ రెడ్డి గారి అకుంఠిత దీక్ష, కష్టం వల్లే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతు బోనస్, మహిళలకు ఉచిత బస్సు, 6 గ్యారంటీలతో ప్రజా పాలన స్థాపించారు.
4. కొండా దంపతుల సేవ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రాహుల్ గాంధీ - రేవంత్ రెడ్డి గార్ల ఆశయాలతో తెలంగాణ రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రతి బీదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తూ రైతుకు సన్నం పండించి బోనస్ ఇప్పిస్తూ, యూరియా టైంకు అందిస్తూ 6 గ్యారంటీలో పథకాలు ప్రతి బీదవాడికి అమలు అయ్యేటట్లు క్షేత్ర స్థాయిలో కష్టపడుతున్నారు.
5. కాంగ్రెస్ కుటుంబం
రాహుల్ గాంధీ గారి దార్శనికత, రేవంత్ రెడ్డి గారి పోరాటం, కొండా దంపతుల గ్రౌండ్ లెవెల్ సేవ - ఈ ముగ్గురి కలయికే తెలంగాణ కాంగ్రెస్ విజయ రహస్యం.
6. శుభాకాంక్షలు
జన్మదినం రోజున రాహుల్ గాంధీ గారు దీర్ఘాయుష్మాన్ భవ అని కోరుకుంటూ, మీ నాయకత్వంలో దేశం, తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాం.జై రాహుల్ గాంధీ! జై రేవంత్ రెడ్డి! జై కొండా ! కొండా దంపతుల నాయకత్వం వర్ధిల్లాలి...!
మీ...సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

## రాహుల్ గాంధీకి మంత్రి కోమటిరెడ్డి శుభాకాంక్షలు

**నల్లగొండ, జూన్ 19 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న కృషి దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ దేశ భవిష్యత్తు కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆకాంక్షించారు. దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఆయనకు కలగాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.




4080 కి.మీ - 150 రోజులు- 12 రాష్ట్రాలు-2 కేంద్రపాలిత ప్రాంతాలు -కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు దీష్ఘుతీఫ్జీశీసశ్రీఫ్తీు భారతదేశాన్ని ఐక్యంగా ఉంచటం కోసం ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం పోరాటం చేసిన లోకసభ ప్రతిపక్ష నేత భారతదేశ భావి ప్రధాని గౌరవ శ్రీ రాహుల్ గాంధీ గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ఆనందకరమైన పుట్టిన రోజు వేడుకలు మనసారా జరుపుకోవాలి అనీ కోరుకుంటున్నాను..????.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్..

## హైటెక్స్ లో (ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ ఇంటిరీయర్ డిజైన్) 2026ను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ,×××ణ అధ్యక్షులు జిగ్నేష్ మోదీ ,వివిధ స్టాల్స్ ప్రతినిధులు

**మంత్రి పొన్నం ప్రభాకర్**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (×××ణ) హైదరాబాద్ రీజినల్ చాప్టర్ గత మూడు దశాబ్దాలుగా డిజైన్ రంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తోంది. ఆర్కిటెక్చర్, ఇంటీరియర్స్, డిజైన్ మరియు అనుబంధ పరిశ్రమలకు ×అంఱఅఎవతీ ౘ జాతీయ స్థాయి వేదికగా ఎదగడం అభినందనీయం..ఈ ప్రదర్శనలో అత్యాధునిక ఉత్పత్తులు, సాంకేతికతలు, వినూత్న డిజైన్ ఆలోచనలు, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన పరిష్కారాలు ప్రదర్శించబడుతున్నాయి.. ఇటువంటి వేదికలు పరిశ్రమల అభివృద్ధికి, వ్యాపార అవకాశాల విస్తరణకు, నూతన భాగస్వామ్యాల ఏర్పాటుకు దోహదపడతాయి..దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఆర్కిటెక్టులు, ఇంటీరియర్ డిజైనర్లు, తయారీ సంస్థలు, విద్యార్థులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొనడం ×అంఱఅఎవతీ ౘ జాతీయ స్థాయి ప్రాధాన్యతను చాటుతోంది.
డిజైన్ అనేది కేవలం అందానికే పరిమితం కాకుండా ప్రజల జీవన విధానం, పనితీరు, సౌకర్యాలు, సుస్థిరత మరియు జీవన నాణ్యతను ప్రభావితం చేసే కీలక అంశం.మీవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమర్థవంతమైన, అందుబాటులో ఉండే, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన వాతావరణాల సృష్టిలో డిజైనర్ల పాత్ర అత్యంత ముఖ్యం..తెలంగాణ దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని, హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడుతూ అభివృద్ధి చెందుతుంది..తెలంగాణ పట్టణాభివృద్ధి, రవాణా, గృహనిర్మాణం, ఆరోగ్యం, విద్య మరియు మౌలిక వసతుల రంగాల్లో ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోంది
ఈ అభివృద్ధి ప్రయాణంలో డిజైన్ మరియు నిర్మాణ రంగాలకు మరింత అవకాశాలు







లభిస్తాయి..ఆవిష్కరణ, సుస్థిరత మరియు బాధ్యతాయుతమైన డిజైన్ భవిష్యత్ నిర్మాణ రంగానికి కీలకమని, శక్తి సామర్థ్య భవనాలు, స్మార్ట్ టెక్నాలజీలు, పర్యావరణ హిత నిర్మాణ సామగ్రి వినియోగం అవసరం..విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వర్క్‌షాపులు, ప్రదర్శనలు, శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్ డిజైనర్లు, ఆర్కిటెక్టులు మరియు ఆవిష్కర్తలకు ప్రేరణనిస్తాయి..



RNI.No. TELTEL/2010/32434
# అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక

## ఆట



# థర్డ్ అంపైర్ వివాదస్పద నిర్ణయం

ఇండియా ఏ, అఫ్గానిస్తాన్ ఏ జట్ల మధ్య జరిగిన ఐదో ట్రై-సిరీస్ వన్డే మ్యాచ్ ఒక బిగ్ కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. టీమిండియా యంగ్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అవుట్ విషయంలో థర్డ్ అంపైర్ ఇచ్చిన ఒక డెసిషన్ గ్రౌండ్‌లోనే కాకుండా సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపింది. అఫ్గాన్ ప్లేయర్ పట్టిన క్యాచ్ క్లియర్‌గా ఉన్నట్లు రిప్లైస్ లో కనిపించినా, థర్డ్ అంపైర్ మాత్రం బ్యాటర్‌కు ఫేవర్ గా నిర్ణయం తీసుకున్నాడు. బాల్ గ్రౌండ్‌కు తగిలిందనే సాకుతో నాటౌట్ అని ప్రకటించడంతో అఫ్గాన్ టీమ్ షాక్‌కు గురైంది. ఈ ఇన్సిడెంట్ జరిగినప్పుడు వైభవ్ సూర్యవంశీ ఇంకా పరుగుల ఖాతా కూడా తెరవలేదు. అఫ్గాన్ ఫీల్డర్ క్యాచ్ అందుకోవడంతో తను అవుట్ అయ్యానని ఫిక్స్ అయిన వైభవ్, అప్పటికే పిచ్ వదిలి బౌండరీ లైన్ వరకు వెళ్లాడు. కానీ జెయింట్ స్క్రీన్ పై థర్డ్ అంపైర్ గ్రీన్ లైట్ (నాటౌట్) ఫ్లాష్ చేయడంతో మళ్లీ క్రీజులోకి వెనక్కి వచ్చాడు. బాల్ కొంత భాగం నేలకు తగిలిందని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నానని అంపైర్ చెప్పాడు. ఈ విచిత్రమైన డెసిషన్ చూసి మైండ్ బ్లాక్ అయిన అఫ్గానిస్తాన్ ఏ ప్లేయర్స్ ఆన్-ఫీల్డ్ అంపైర్ల దగ్గరకు వెళ్లి గట్టిగా ఆర్గ్యూ చేశారు. థర్డ్ అంపైర్ అసెస్‌మెంట్ అస్సలు ఫెయిర్‌గా లేదంటూ నెటిజన్లు సైతం సోషల్ మీడియాలో అంపైరింగ్ ప్రమాణాలపై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఐపీఎల్ 2026 లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 రన్స్ చేసి ఆరెంజ్ క్యాప్ గెలిచిన ఈ 15 ఏళ్ల వండర్ కిడ్, లంక టూర్‌లో మాత్రం దారుణంగా తడబడుతున్నాడు. అఫ్గాన్‌తో మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ పుణ్యమా అని ఒక లైఫ్ లైన్ దక్కినా దాన్ని వైభవ్ సరిగ్గా యూజ్ చేసుకోలేకపోయాడు. టోటల్ గా రెండు సార్లు బతికిపోయిన ఈ యంగ్ బ్యాటర్, కేవలం 38 రన్స్ మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. ఫరీదూన్ దావూద్‌జాయ్ వేసిన బాల్‌ను మిస్‌హిట్ చేసి కవర్ పాయింట్ లో ఉన్న ఖాలిద్ తనివాల్‌కు సింపుల్ క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఐపీఎల్ లో వరల్డ్ బెస్ట్ బౌలర్లను ఊచకోత కోయడంతో వైభవ్ పై ఫ్యాన్స్ పెట్టుకున్న ఎక్స్‌పెక్టేషన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి. కానీ టి20 నుంచి వన్డే ఫార్మాట్ కు మారే క్రమంలో తను తీవ్ర ఒత్తిడిని ఫేస్ చేస్తున్నాడు. పైగా శ్రీలంక ఏ టీమ్‌తో జరిగిన లాస్ట్ మ్యాచ్ లో కాంట్రవర్షియల్ సూపర్ ఓవర్ ముగిసిన తర్వాత లంక ప్లేయర్ తో వైభవ్ ఫిజికల్ అల్టెకేషన్ (భౌతిక గొడవ) కు దిగాడు. ఆ మ్యాచ్ లో ఇండియా ఏ టీమ్ ఓడిపోగా, వైభవ్ ప్రవర్తనపై విమర్శలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ అఫ్గాన్ మ్యాచ్ లో అంపైర్ నిర్ణయంతో వైభవ్ వార్తల్లో నిలిచాడు. ఈ సిరీస్ లో వైభవ్ తన టాలెంట్ కు తగ్గట్లు ఆడలేకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కూడా టెన్షన్ పెడుతోంది.




# అఫ్గాన్-ఏపై భారత్-ఏ ఘన విజయం

ముక్కోణపు వన్డే సిరీస్‌లో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్-ఏ అదరగొట్టింది. అఫ్గానిస్థాన్-ఏతో బుధవారం జరిగిన మ్యాచ్ సమష్టిగా రాణించిన భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. స్పిన్ ఆల్‌రౌండర్ నిషాంత్ సింధు(4/31) నాలుగు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ భారీ విజయంతో ఈ ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్‌కు ఫైనల్ బెర్త్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 319 పరుగుల భారీ స్కోర్ చేసింది. ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 58), తిలక్ వర్మ(75 బంతుల్లో 5 ఫోర్లతో 59), కుమార్ కుశాగ్ర(67 బంతుల్లో 5 ఫోర్లతో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 38), రుతురాజ్ గైక్వాడ్(31 బంతుల్లో 4 ఫోర్లతో 30), విప్రజ్ నిగమ్(20 బంతుల్లో 4 ఫోర్లతో 30) పర్వాలేదనిపించారు.







## అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరఫున 11వ హాట్రిక్ కావడం విశేషం.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




## ఆల్ఫా ట్రైలర్ విడుదల

యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొర్రెలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## పెద్ది నుంచి చికిరి చికిరి ఫుల్ సాంగ్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటించిన సూపర్ హిట్ చిత్రం 'పెద్ది' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'చికిరి చికిరి' అనే పాటకి సంబంధించిన ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో రామ్ చరణ్ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్, మాస్ కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచాయి. చరణ్ రగ్డ్ లుక్‌లో, ఊర మాస్ స్టెప్పులతో ఇరగదీయగా, జాన్వీ కపూర్ ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో కుర్రకారు మతులు పోగొడుతోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.




## మా ఇంటి బంగారంలో సమంత పవర్‌ఫుల్ రోల్

టాలీవుడ్ నటి సమంప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434